पावरग्रिड

पावर ग्रिड कारपोरेशन ऑफ इंडिया लिमिटेड

द. क्षे. पा. प्रणाली-I, सिकंदराबाद-80

**अंतर कार्यालय ज्ञापन**

प्रेषकः अपर महाप्रबंधक(परि. क्षे.यो. व वाणिज्य)
सिकंदराबाद

सेवा मेः श्री. ए.वी.एल.एन.राव
उप महाप्रबंधक, प्रोद्दटूर

संदर्भः दक्षेपाप्र-1/आर.टी.आई/

दिनांकः 02.07.15

**विषय/** Sub:सूचना का अधिकार अधिनियम 2005 के अंतर्गत श्री. के. हनुमंत रेड्डी, कर्नूल द्वारा माँगी गई समाचार के बारे में / **Information sought by Sri K.Hanumantha Reddy, Kurnool Dist under RTI Act, 2005 - Reg.**

कृपया साथ में संलग्न अंतर कार्यालय ज्ञापन Power Grid/NR-I/RTI/774/3025 दिनांक 24.06.15 की प्रति देखें, जिसके साथ संलग्न श्री. के. हनुमंत रेड्डी, कर्नूल से प्राप्त पत्र की प्रति, जो सूचना अधिकार अधिनियम के तहत कर्नूल-तिरुवलम लाईन के बारे में सूचना मांगी गई है। उक्त समाचार भेजने का कष्ट करे ताकी हमें आवेदक को जवाब दे सकें।

Please find enclosed the copy of IOM ref. Power Grid/NR-I/RTI/774/3025 dt. 24.06.15 enclosing a copy of letter dt. 15.06.15 received from Sri K.Hanumantha Reddy, Kurnool Dist. seeking information regarding Kunrool-Tiruvalem line, under of RTI Act, 2005. The desired information may please be forwarded for onward reply to the Applicant.

वी. गायत्री

**( AGM (Proj,RP & Comml)**

संलग्नकः उपर्युक्तानुसार

o/c

CC: (1) DGM (Vigilance), Sec'bad

(2) G M (AM), Sec'bad .. for kind infn. Pl.

पावरग्रिड

**POWERGRID CORPORATION OF INDIA LTD.**
**NORTHERN REGION-I**
**B-9, QUTAB INSTITUTIONAL AREA**
**KATWARIA SARAI, NEW DELHI, PH 26562934**

**REF No.:** Power Grid/NR-I/RTI/774 3025 **Dtd.**24.06.2015

**Subject:** Information Sought under RTI Act- 2005.

Please find attached herewith Original RTI request dated 03/02/2015 along with original Postal Order No.29F 474355 for Rs.10/- of Shri K.Hanumantha Reddy S/o Nagi Reddy H. No.4/368, Bethamcharla (G&M), Kurnod (Distt), A.P. for providing requisite information desired by the applicant directly as the information sought by the applicant is pertains to your Region i.e. SRTS-I.

Thanking you,

POWERGRID, SRTS-I, RP&IT Dept. No. 553 Dt. 29/6/15 SECUNDERABAD

[Yours faithfully,

**[ T.C.Sarmah ]**
General Manager (PESM)
Designated CPIO, NR-1
POWERGRID, New Delhi

To

**Sh. A. Nagaraju**
Addl. General Manager,
Power Grid Corporation of India Limited
NO. 6-6-8/32 & 395E, Kavadiguda main Road,
Secunderabad-500 080 (A.P.)

**Copy to:**

**Shri K.Hanumantha Reddy S/o Nagi Reddy H. No.4/368, Bethamcharla (G&M), Kurnod (Distt), A.P.:** for information and coordinate with above CPIO in future.

*Not in original*
**Copy to:Addl. General Manager (Vig.), NR-I:** for information, please

Smt. Gayatri
30/6

774 Prasad 23/6/2015

# పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారికి

# సమాచారం కోసం విన్నపం

బేతంచెర్ల,

తేది : 15-6-2015

**శ్రీయుత గౌరవనీయులైన ప్రజా సమాచార అధికారి గారికి,**

**పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (భారత ప్రభుత్వ సంస్థ)**

**జనరల్ మేనేజర్,**

**కట్వాయి సరాయి, న్యూ డిల్లీ.**

**విషయం :-** సమాచార హక్కు చట్టం - 2005 లోని నిబంధనల ప్రకారం ఈ దరఖాస్తు లో పేర్కొన్న అన్ని అంశాల వారి సమాచారమును ఎలాంటి మినహాయింపు లు లేకుండా **"తెలుగు బాష"** లోనే ఇవ్వాలని, ఇప్పించాలని కోరుతున్నాను.

నేను కోరుతున్న సమాచారం నిబంధన 02 ఉప నిబంధన జె మరియు ఐ ప్రకారం రికార్డు పరంగా ఉన్నందున చట్టం నిర్దేశించిన నిబంధనల ప్రకారం రికార్డు పరంగా ఉన్న సమాచారాన్ని 07 (1) క్రిందవ్యక్తి స్వేచ్ఛా, జీవన స్వేచ్ఛా క్రింద వెంటనే ఈ దరఖాస్తులో కోరిన సమాచారం ఇవ్వాలని, ఇప్పించాలనికోరుతున్నాను.

ఈ చట్టం నిర్దేశించిన నిర్ణీత ఫీజును రూ.10/-లను ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతపరుస్తున్నాను. నేను కోరుతున్న సమాచారం వెంటనే అందించడంలో ఆలస్యమైన నా సమాచార హక్కుకు భంగం కలిగిందని భావించుకుంటానని మీకు మనవి చేసుకుంటూ దరఖాస్తు చేస్తున్నాను.

**మరొక ముఖ్య విషయం :-** నా వ్యక్తిగత చిరునామా ఈ దరఖాస్తుకు సంబంధం లేని ప్రభుత్వ వ్యవస్థలకు గాని, బాహ్య ప్రపంచంలోని ఎంతటి స్థాయిలో ఉన్న వ్యక్తులకు కాని అధికారులకు కాని తెలుపరాదని కోరుతూ విన్నవించుకుంటున్నాను. ఒక వేళ తెలిపినట్లు అయితే 12

ఏప్రిల్ 2003 లోని సుప్రీంకోర్టు దరఖాస్తుదారుల వ్యక్తిగత చిరునామాలు వెల్లడించడంపై వెలువరించిన తీర్పు (ఉత్తర్వుల) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తమరికి విన్నవించుకుంటున్నాను.

**అయ్యా,**

నేను అనగా కానాల హనుమంత రెడ్డి S/O నాగి రెడ్డి , ఇంటి నెం.4-348, బేతంచెర్ల గ్రామం, బేతంచెర్ల మండలం, కర్నూలు జిల్లా నివాసిని. తమరితో చేయు మనవి ఏమనగా ఈ దరఖాస్తులో పేర్కొన్నసమాచార హక్కు చట్టం-2005 లో నిబంధనల ప్రకారం రికార్డు పరంగా ఉన్నందున ఈ చట్టంలోని నిబంధన 07(1) ఉపనిబంధన 02 క్రింద నేను కోరుతున్న సమాచారం వెంటనే ఇవ్వాలని కోరుతున్నాను.

**విషయం :-** భారత ప్రభుత్వంచే మంజూరు చేయబడిన మరియు సిస్టమ్ స్ట్రెంథెనింగ్ ఆఫ్ సదరన్ రీజియన్ క్రింద పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (భారత ప్రభుత్వ సంస్థ) 765 కె.వి. డి/సి, కర్నూలు (ఆంధ్రప్రదేశ్), తిరువేలం (తమిళనాడు) ట్రాన్స్ మిషన్ లైన్ యొక్క నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఎలక్ట్రిసిటీ యాక్ట్, 2003 యొక్క నిబంధనలు మరియు ఇండియన్ ఎలక్ట్రిసిటీ రూల్స్ మరియు దీని సంబందిత చట్టాల ప్రకారం ఒక పెద్ద పవర్ గ్రిడ్‌ను నిర్మించి యున్నారు. కాని ఈ పవర్ గ్రిడ్ నిర్మాణ పనిలో మరియు పవర్ గ్రిడ్‌కు వచ్చుచున్న విద్యుత్ సప్లయ్ లైన్, టవర్స మరియు టవర్స్‌కి వాడినటువంటి ఆంగ్లెర్‌ల విషయంలో మరియు టవర్స్ బేస్ లెవెల్ బేస్ విషయంలో దీర్ఘకాలిక ప్రాతిపదికపై పనులు చేపట్టక పోవటం పవర్ గ్రిడ్‌కు శాపంగా మారింది. ముఖ్యంగా నిర్మాణంలో లోపాల వలన నష్టాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. గుత్తేదారులు (కాంట్రాక్ట్) వారి నుండి ముడుపులు స్వీకరించడానికి అలవాటు పడిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినుధులు ఈ పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలివేశారు. ఫలితంగా టవర్లకు సంబందించిన ప్రతి మెటీరియల్ (ఆంగ్లెర్స్, పాంతర్ కండక్టర్, డిస్క్) నాణ్యత లేక పోవటంతో చిన్నపాటి వర్షాలకు, గాలులకు టవర్లు పడిపోయే అవకాశం ఉన్నది. ఇందుకు నిదర్శనం ఓర్వకల్లు సబ్-స్టేషన్ పవర్ గ్రిడ్ సమీపంలో నిర్మాణం పూర్తి అయిన 5 టవర్స్ చిన్న తేలికపాటి గాలి వానకు బేస్ లెవల్ నుండి పూర్తిగా ద్వంసం అయి పొలాలలో

క్రింద పడిపోయాయి. ఇప్పటికైనా ప్రజా పనుల విషయంలో వాటి నిర్వహణలో ఉన్నత స్థాయి ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే భారత దేశ ప్రజలకు భరోసా ఉంటుంది.

ఈ పవర్ గ్రిడ్ నిర్మాణం సంబంధిత అధికారులు అయిన ఇంజనీర్స్, డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ వారి పరిశీలనలో పనులు జరుగుచున్నవి అని విన్నాను. ఈ నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో వేల కోట్ల రూపాయలు వెచ్చించి దీర్ఘకాలిక ప్రతిపాదన పై పనులు జరుగుచున్నవి. కాని ఈ పనులు నాసిరకంగా జరుగుచున్నవి. ముఖ్యంగా టవర్స్ బేస్ లెవెల్ పునాదులలో వేయు కాంక్రీట్‌లో చాలా తక్కువగా ఇసుకను వాడుచున్నారు. ఇసుకకు బదులు కంకర క్రషర్‌ల వద్ద వేస్ట్‌గా నిరుపయోగంగా పడి ఉన్న డస్టును మరియు సిమెంటు వాడవలసిన ప్రమాణాలకన్నా చాలా తక్కువ పరిమాణంలో అనగా క్యూబిక్ మీటర్ కంకరకు కేవలం 2 సిమెంటుబ్యాగులను మాత్రమే వాడుచున్నారు. ఈనిర్మాణాలు ఇలాగే పూర్తిఅయినవి. ఇటువంటి దారుణమైన నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతుంటే అలా పనులను చేస్తుంటే ఆ పనులను పరిశీలించకుండా ప్రభుత్వ అధికారులు ఏమి చేస్తున్నారు. మీరు సంబంధిత పర్యవే క్షణ అధికారులపై చర్యలు తీసుకొని అలాంటి నిర్మాణాలు ఎక్కడెక్కడ జరుగుచున్నవి, వాటి పనులన్నింటినీ నిలుపుదల చేయించి ఆ నిర్మాణాలను సరియైన ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ దరఖాస్తు చేసుకుంటున్నాను.

ఈ పవర్ గ్రిడ్ నిర్మాణాలకు మరియు టవర్స్ నిర్మాణాలకు సంబంధించి, మరియు విద్యు త్ టవర్స్‌లపై విద్యుత్ ప్రసారం / సరఫరా కోసం వాడిన విద్యుత్ తీగలు (పాంతర్ కండక్టర్స్) అల్యూమినియంతో కూడినవా లేదా, మరీ తక్కువ క్వాలిటీ అల్యూమినియం తీగలా, ఆ తీగలు, మరియు టవర్స్ సంబంధిత నిర్మాణానికి వాడిన ఆంగ్లెర్సను మరియు టవర్స్ సంబంధిత నిర్మా ణానికి వాడిన ఆంగ్లెర్స్‌ను మరియు టవర్స్ బేసల్‌ల పునాదులకు వాడిన కాంక్రీట్ సంబంధించి భారత ప్రమాణాల సంస్థ ( BEAURO OF INDIAN STANDARDS ) నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నాయా ? విద్యుత్ ప్రవహించే తీగలతో కూడిన టవర్స్ ఎన్ని ఉన్నాయి ? ఆ విద్యుత్ టవర్స్ వాటి దగ్గర ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ చట్టంలోని ఎర్తిం గ్ నిబంధనలు నిర్దేశించిన విధంగా ఎర్తింగ్‌కు వాడిన మెటీరియల్ నాణ్యతతో కూడిన ప్రమాణా లకు అనుగుణంగా ఉందా ? ఎర్తింగ్ సరిగా లేనందున ప్రమాదాలు సంభవించే అవకాశము

ఉన్నది. ఆ తీగలు ఎన్ని కిలోమీటర్ల పరిధిలో ఎన్నిటవర్స్‌కు ఉంది. విద్యుత్ టవర్ల జీవనకాలము ఎంత ? విద్యుత్ తీగల జీవన కాలం ఎంత ? ఈపనులు చేయడానికి కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థ ఏది , ఎవరు ? టెండర నంబరు ఎంత అన్న వివరాలతో పాటు ప్రయివేటు వ్యక్తుల భూములలో టవర్స్ నిర్మాణమును చేపట్టినందుకు బాధిత భూమి యజమానులకు (రైతులకు) మరియు నిర్మాణ దశలలో రైతులకు తమ భూములలో పంటను కోల్పోయినందుకు ఏ ఏ పంట లకు ఎంత నష్టపరిహారం చెల్లించుచున్నారు. భూమి యొక్క మరియు పంట నష్టపరిహారాన్ని చెల్లించేది ఎవ్వరు ? బాధితులకు చెల్లించుచున్న నష్టపరిహారం ఎంత ? ఇప్పటి వరకు ఎంత మందికి చెల్లించియున్నారు? అన్న వివరాలతో పాటు ఈ పవర్ గ్రిడ్‌కు మొత్తం ఎన్ని టవర్లు, ఎంత ఎత్తులో ఉన్నాయో సూచిస్తున్న నియమావళి బోర్డుల వివరాలు, వాటి ఫోటోగ్రాఫులను, వీడియో గ్రాఫులను నాకు ఇవ్వాలని / ఇప్పించాలని కోరుతున్నాను.

**ముఖ్య విషయం :-**

ఈ పవర్‌గ్రిడ్ నిర్మాణానికి సంబంధించి నాకు మీరు నిర్మాణా ప్రమాణాలను **BEAURO OF INDIAN STANDARDS** భారత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన విధంగా ఉన్న గుర్తింపు పొందినటువంటి, టవర్స్ బేస్ లెవెల్ లో వాడిన సిమెంట్ కాంక్రీట్‌ను ల్యాబ్ టెస్టింగ్ చేయించి క్వాలిటీ కంట్రోల్ రిపోర్ట్‌ను మరియు టవర్స్ నిర్మాణానికి వాడిన ఆంగ్లేర్స్ మరియు తీగలు, డిస్క్ ల ప్రమాణాల మరియు విద్యుత్ ప్రవహించడానికి వాడిన ( పాంథర్ ) తీగల అల్యూమినియం క్వాలిటీ సంబందించిన వివరాలను, వాటి జిరాక్స్ కాపీలను తగిన అధికారులచే అధికారికంగా సర్టిఫైడ్ చేయించి సర్టిఫైడ్ కాపీలను నాకు ఇవ్వాలని / ఇప్పించాలని కోరుతున్నాను.

పైన కోరిన సమాచారం మీ ప్రభుత్వ యంత్రాంగం పరిధిలోనిది కానట్లయితే సంబంధిత శాఖకు సెక్షన్ 6(3) ప్రకారంగా 5 రోజుల్లోగా బదిలీ చేయగలరు. అందుకు సంబందించి కాపీ ని నాకు పంపగలరు. మీ కార్యాలయానికి సంబందించిన సమాచార హక్కు చట్టం-2005 ప్రకారంగా మొదటి అప్పిలేట్ అధికారి వివరాలు ఇవ్వగలరు.

నేను కానాల హనుమంత రెడ్డి **S/O** కె.నాగి రెడ్డి, బేతంచెర్ల గ్రామం, బేతంచెర్ల మండలం, కర్నూలు జిల్లా తమరితో చేయు మనవి ఏమనగా నేను ఈ దరఖాస్తులో కోరిన

అంశాల సమాచారం ఎలాంటి మినహాయింపులు లేకుండా **తెలుగు బాషలోనే** ఇవ్వాలని కోరు తున్నాను. అలాగే నేను ఈ దరఖాస్తులో పేర్కొన్న అంశాలు, వారి సమాచారమును నాకు సమాచార హక్కు చట్టం 2002 లోని నిబంధన 07(1) క్రింద వ్యక్తి స్వేచ్ఛ, జీవన స్వేచ్ఛా పరిధి క్రింద ఇవ్వాలని కోరుతున్నాను. కావున నేను కోరుతున్న సమాచార హక్కు చట్టం-2005 లోని నిబంధన 02 ఉపనిబంధనలు ఎఫ్,ఐ ల ప్రకారం సమాచారం రికార్డుపరంగా ఉన్నందున వెంటనే ఇవ్వాలని కోరుతున్నాను. ఒక వేళ సమాచార హక్కు చట్టం - 2005 నిర్దేశించిన విధంగా సమాచారం ఇవ్వలేక పోయిన / ఇప్పించ లేకపోయిన, దుర్బుద్ధితో నిరాకరించిన, తెలిసి కూడా తప్పుడు సమాచారం ఇచ్చిన అసంపూర్ణ, తప్పు దోవ పట్టించే సమాచారం ఇచ్చిన / ఇప్పించిన నేను కోరుతున్నా సమాచారం కాని, రికార్డు పరంగా ఉండే సమాచారాన్ని కావాల ని ద్వంసం చేసిన, చట్ట ప్రకారం సమాచారం అందించే ప్రయత్నాలకు అవరోధం కల్పించిన, కలిగించిన రాజ్యాంగ చట్టం - 1950 లోని అధికరణా ల ప్రకారం రాజ్యాంగ రక్షకులై న ( HIGH COURT ) ఉన్నత న్యాయస్థాలను, సర్వోన్నత న్యాయస్థానాన్ని ( SUPREME COURT ) అను ఆశ్రయి స్తానని మీకు మనవి చేసుకుంటున్నాను.

అలాగే నేను కోరుతున్న అంశాల సమాచారం ఇచ్చేందుకు అయ్యే ఖర్చులను చట్ట ప్రకారం భరించడానికి, చెల్లించడానికి సంసిద్ధుడనని ఒక వేళ చట్ట విరుద్ధంగా ఉంటే నేను చెల్లించలేనని మీకు తెలియ చేసుకుంటున్నాను.

**ఇట్లు**

**తమ విధేయులు**

K. Hanumantha Reddy.

నా చిరునామా :-

**కె.హనుమంత రెడ్డి**
**s/o నాగిరెడ్డి,**
**ఇంటి నెం.4-348, శ్రీనగర్ కాలనీ,**
**బేతంచెర్ల - 518599.**
**కర్నూలు జిల్లా.**
**సెల్ నెంబరు : 9951516229**